# ఆరోగ్యం కుటుంబ సంక్షేమం

☛ 2007-08 సం.లో 4561 కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించి 53.7%తో ప్రగతి సాధించనైనది. జిల్లాలో 68 కేంద్రాలలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించి, జనాభా నియంత్రణకు నిరంతర కృషి జరుగుచున్నది.

☛ ఈ సం॥ 15590 గర్భిణీ స్త్రీలను నమోదు చేసి వారికి అన్ని పరీక్షలు నిర్వహించనైనది. 13890 మంది పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వనైనవి.

☛ జిల్లాలో ఈ సంవత్సరము అదనంగా నాలుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రములను 24 గంటలు పనిచేసే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేయనైనది. మొత్తము 27+10 = 37 (24 గంటల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు)

4) జాతీయ గ్రామీణ ఆరోగ్య ఉద్యమంలో (నేషనల్ రూరల్ హెల్త్ మిషన్), శిశు పునరుత్పత్తి ప్రాజెక్టు-2లో ప్రతి 1000 జనాభాకు ఒక స్వచ్ఛంద మహిళా ఆరోగ్య కార్యకర్త చొప్పున జిల్లాకు కేటాయించిన 3122లో ఇప్పటి వరకు 2931 మందికి జిల్లా మహిళా ప్రాంగణంలో శిక్షణ ఇచ్చి తల్లి, పసిపిల్లల మరణాలు మరియు గ్రామాలలో అంటువ్యాధుల నివారణ, నియంత్రణ మరియు గ్రామ పరిసరాల పరిశుభ్రతకు వీరి ద్వారా కృషి జరుగుచున్నది.

5) నాబార్డ్ నిధుల ద్వారా జిల్లాలో 64 ఆ.ఉ.కేంద్రాలు నిర్మించుటకు ఏర్పాట్లు చేయనైనది.

6) జనని సురక్ష యోజన పథకంలో ప్రతి తల్లి, శిశువు క్షేమంగా ఉండుట కొరకు ఆసుపత్రిలో ప్రసవాలను ప్రోత్సహించుటకు ఏప్రిల్'07 నుండి జూన్'07 వరకు 2,456 మంది తల్లులకు 1000 రూ.ల చొప్పున ఇవ్వనైనది. దీనిమూలంగా జిల్లాలో మాతృ, శిశు మరణాలు తగ్గి ఆసుపత్రులలో ప్రసవాల సూచిక పెరుగుచున్నది. గత ఏప్రిల్ నుండి పట్టణ ప్రాంత నిరుపేద తల్లులకు కూడా ఆసుపత్రి ప్రసవాలకు రూ॥ 600/-లు పారితోషికం ఇవ్వనైనది.

7) అర్హులైన పేద గర్భిణీ స్త్రీలు తమ సమీప పట్టణాలలోని ఆసుపత్రులలో 3సార్లు పరీక్షల కొరకు వెళ్లుటకు జిల్లాలో 40వేల మంది గర్భిణీస్త్రీలకు ఉచిత బస్సుపాసులు ఇవ్వనైనవి.

8) జిల్లాలో ప్రతి మూడు మండలాలను ఒక కేంద్రంగా గుర్తించి 20 కేంద్రాలలో గ్రామీణ అత్యవసర రవాణా పథకంలో, 108 మాతా, శిశు రక్షక్ 12 అంబులెన్సులు ఏర్పాటు చేసి షెడ్యూల్డు కులములు మరియు తెగల కుటుంబాలకు చెందిన గర్భిణీ స్త్రీలను మరియు అత్యవసర కేసులను సమీప ఆసుపత్రులకు ఉచితంగా తరలించుటకు ఏర్పాట్లు జరుగుచున్నవి.

9) జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ ద్వారా జిల్లాలో మూడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రములు 1) చిలుకూరు 2) హాలియా 3) డిండి లకు సరిక్రొత్త అంబులెన్సు వాహనములు ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ సేవల వినియోగమునకు ఏర్పాటు చేయనైనది.

10) జిల్లాలో సమగ్ర అత్యవసర ప్రసూతి పసి పిల్లల ఆరోగ్య సేవాకేంద్రాలుగా 1) దేవరకొండ 2) నాగార్జునసాగర్ 3) మిర్యాలగూడ 4) సూర్యాపేట 5) భువనగిరి ఆసుపత్రులను గుర్తించి, 24 గంటలు ప్రసూతి, చిన్న పిల్లల, మత్తు మందు ఇచ్చే డాక్టర్లు ఉండేటట్లు మరియు రక్తమార్పిడి వసతుల ఏర్పాటుకు కృషి జరుగుచున్నది.

11) జాతీయ గ్రామీణ ఆరోగ్య ఉద్యమంలో జిల్లాలోని 1178 గ్రామ పంచాయితీలకు, గ్రామ స్థాయి నిధులు కేటాయించి సంబంధిత గ్రామ ఆరోగ్య సంఘం సలహా మేరకు గ్రామ సర్పంచ్ మరియు ఎ.ఎన్.ఎం.ల ద్వారా అంటువ్యాధుల నియంత్రణకు, త్రాగు నీటి వనరుల క్లోరినేషన్ కొరకు మరియు పరిసరాల పరిశుభ్రత కొరకు గ్రామ పంచాయతి జనాభా ప్రాతిపదికపై జిల్లాలోని 1178 గ్రామ పంచాయితీయులకు 1,21,69,000/- రూపాయలను విడుదల చేయడమైనది.

12) జిల్లాలో అంటువ్యాధుల నివారణ కొరకు 15 అప్రమత్త ఎపిడెమిక్ కేంద్రాలు ఏర్పాటు చేసి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించి వ్యాధుల నివారణకు చర్యలు చేపట్టనైనవి.

13) 2007 సం॥లో జూన్ వరకు జిల్లాలో 114 మలేరియా వ్యాధిగ్రస్తులను గుర్తించి పూర్తి చికిత్స అందించి నివారణ చర్యలు తీసుకోనైనది. ఈ ఏప్రిల్ మాసంలో ఒక (1) మెదడు వాపు కేసు నమోదు అయినది. సంబంధిత గ్రామము మరియు చుట్టుప్రక్కల గ్రామాలలో తగు చర్యలు చేపట్టనైనవి మరియు క్రిష్ణపట్టి (గుర్తించిన) ఏరియాలో అన్ని గ్రామాలలో మలేరియా నివారణకు అన్ని ఆవాసాలలో డి.డి.టి.స్ప్రె జరుగుతుంది.

14) జిల్లాలో 72 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు డెవలప్‌మెంట్ సొసైటీలు ఏర్పాటు చేసి ఒక్కొక్క ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు రూ. 1,60,000/- మరియు 24 గంటల ప్రా.ఆ.కే.లకు 1,90,000/- చొప్పున మొత్తం 1,45,30,000/- విడుదల చేయడం జరిగినది.

15) సంచార వైద్య కేంద్రాలు :- గ్రామీణ నిరుపేదలకు తమ ఆవాసాలలోనే వైద్య సేవలు అందించుటకు జిల్లాలో 4 సంచార వైద్య కేంద్రాలు మంజూరి అయినవి. 1) దేవరకొండ 2) మర్రిగూడ 3) మట్టంపల్లి మరియు 4) గుండాల కేంద్రాలలో ప్రారంభించబడి స్వచ్ఛంద సంస్థల ద్వారా, వైద్య సేవలు అందించబడుతుంది.